క్లుప్తంగా

ఆర్థికసాయం అందజేత

రామగిరి(నల్లగొండ): తిప్పర్తి మండలంలో పలువురికి జెడ్పీ ఫ్లోర్ లీడర్ పాశం రాంరెడ్డి సోమవారం ఆర్థిక సహాయం అందజేశారు. నూకలవారిగూడెంలో క్యాన్సర్‌కు గురైన నూకల చంద్రకళను పరామర్శించి రూ. 20 వేలు, సర్జరీ చేయించుకున్న నూకల నాగరాజు కుటుంబానికి రూ. 10 వేలు, అనారోగ్యంతో బాధపడుతున్న తిప్పర్తికి చెందిన పల్లె రమేష్ కుమారుడి వైద్య ఖర్చులకు రూ. 10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట సర్పంచ్ రమేష్, జాకటి మోష, గుండా సత్యనారాయణ, ముత్తినేని శ్యాంసుందర్ తదితరులు ఉన్నారు.

చే గువేరాకు నివాళి



నివాళులర్పిస్తున్న నాయకులు

నకిరేకల్ : చే గువేరా వర్ధంతిని నకిరేకల్‌లోని యానాల మల్లారెడ్డి స్మారక భవనంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. చే గువేరా చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకుడు ఎం.డేవిడ్ కుమార్, అంబటి చిరంజీవి, ఇందూరు సాగర్, జ్వాల వెంకటేశ్వర్లు, ఉపేంద్ర, సిలివేరు జానయ్య, అంబటి వెంకన్న, బూరుగు సత్తయ్య, జానపాటి దేవయ్య, మామిడోజు వెంకటేశ్వర్లు, రావులు లింగయ్య, శంకర్, జానయ్య, సోమయ్య, చెరుకు సైదులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

కేతేపల్లి : వానాకాలం సీజన్ వరికోతలు ప్రారంభమైనందున ప్రభుత్వం వెంటనే గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని కాంగ్రెస్ పార్టీ కిసాన్‌సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ అలుగుబెల్లి మహేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం ఆయన కేతేపల్లిలో విలేకరులతో మాట్లాడారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో రైతులు తమ ధాన్యాన్ని ప్రైవేటు వ్యాపారులకు విక్రయించి నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

జీపీ కార్మికుల ధర్నా

చిట్యాల : పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ మండలంలోని పలు గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న పారిశుద్ధ్య, వివిధ విభాగాల కార్మికులు సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో చిట్యాల ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. అనంతరం ఎంపీఓ పద్మకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నారబోయిన శ్రీనివాసులు, జీపీ కార్మిక సంఘం ప్రతినిధులు అర్రూరి మల్లేశం, మహంకాళి బాలమ్మ, మేడి శంకరయ్య, రమణ, మహేష్, యాదమ్మ, రాములు, భిక్షం, యాదయ్య, స్వప్న పాల్గొన్నారు.

నాంపల్లి బంద్ ప్రశాంతం

నాంపల్లి : నాంపల్లి మండలాన్ని రెవెన్యూ డివిజన్ చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం అఖిలపక్ష నాయకులు నాంపల్లి సంపూర్ణ బంద్‌కు పిలుపునిచ్చారు. దీంతో వ్యాపారులు స్వచ్ఛందంగా దుకాణాలు మూసివేసి బంద్‌కు మద్దతు తెలిపారు. అదేవిధంగా 26వ రోజు అఖిలపక్ష నాయకులు దీక్ష కొనసాగించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువ కేంద్రం జాతీయ అధ్యక్షుడు గాలెంక గురుపాదం, కొరె సాయిరాం, టీడీపీ మండల అధ్యక్షురాలు మొగుదాల పార్వతమ్మ, ఊరుపాక వెంకటయ్య, బీజేవైఎం జిల్లా కోశాధికారి పానగంటి మహేష్, నాంపల్లి సతీష్, పన్నాల మల్లయ్య, మంగి మహేష్, గాదెపాక సంజీవ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ పనులు ప్రారంభం



శంకుస్థాపన చేస్తున్న బీఆర్‌ఎస్ జెడ్పీ ఫ్లోర్ లీడర్ పాశం రాంరెడ్డి

రామగిరి(నల్లగొండ): తిప్పర్తి మండల కేంద్రంలోని నూకలవారిగూడెంలో ఎల్లమ్మ తల్లి ఆలయ నిర్మాణ పనులను బీఆర్‌ఎస్ జెడ్పీ ఫ్లోర్ లీడర్ పాశం రాంరెడ్డి సోమవారం ప్రారంభించారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సొంత నిధులతో గుడి నిర్మాణం, ప్రహరీ నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రొట్టెల రమేష్, జాకటి మోష, గుండా సత్యనారాయణ, పోకల సతీష్, ముత్తినేని శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

'బ్రేక్ ఫాస్ట్' పరిశీలన



బ్రేక్ ఫాస్ట్‌ను పరిశీలిస్తున్న డీఈఓ

నకిరేకల్ : మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో సీఎం బ్రేక్ ఫాస్ట్ నిర్వహణ తీరును సోమవారం డీఈఓ భిక్షపతి పరిశీలించారు. ఆయన వెంట కార్యక్రమ ప్రత్యేక అధికారి కోటేశ్వరరావు, సివిల్ సప్లయ్ డీటీ జ్యోతి, ఎంఈఓ నాగయ్య ఉన్నారు.

ఇష్టానుసారంగా రోడ్డు నిర్మాణం!

- మునుగోడు– నల్లగొండ ప్రధాన రోడ్డులో రూ. కోటి 50 లక్షలతో పనులు
- నాణ్యత పాటించడం లేదని స్థానికుల ఆరోపణ
- ఉన్నతాధికారులు పర్యవేక్షణ చేయాలని డిమాండ్

మునుగోడు : మునుగోడు–నల్లగొండ ప్రధాన రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. దగ్గరుండి పనులు పర్యవేక్షించాల్సిన అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తుండడంతో పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ ఇష్టానుసారంగా సీసీ రోడ్డు నిర్మిస్తున్నట్లు పలువురు స్థానికులు ఆరోపిస్తున్నారు. సమపాలల్లో సిమెంట్, ఇసుక, కంకర వేయాల్సిన కాంట్రాక్టర్ సిమెంట్, ఇసుకను భారీగా తగ్గించి తక్కువ ధరకు లభించే కంకర, డస్ట్ కలిపి రోడ్డు వేస్తుండడంతో రోడ్డుపై కంకర తేలుతోంది. సీసీ రోడ్డు నిర్మాణంలో



సిమెంట్ తక్కువగా వేయడంతో రోడ్డుపై తేలిన కంకర

20 ఎం.ఎం కంకరకు బదులు 40 ఎం.ఎం కంకర కలిపి వేస్తున్నారు. నాణ్యత లేకుండా రోడ్డు వేస్తుండడంతో త్వరలోనే దెబ్బతిని గతంలో వలె గుంతలమయంగా మారే ప్రమాదం ఉందని పలువురు వాహనదారులు వాపోతున్నారు.

రూ.కోటి 50 లక్షలు మంజూరు

గత ఏడాది కురిసిన భారీ వర్షాలకు మునుగోడు పెద్ద చెరువు నిండి అలుగుపోయడంతో నీరంతా రోడ్డుపై పారి నల్లగొండ– మునుగోడు ప్రధాన రహదారి అర కిలోమీటరు మేర పూర్తిగా ధ్వంసమైంది. దీంతో ఆ రోడ్డు వెంట రాకపోకలు జరిపేందుకు వాహనదారులు పడరాని పాట్లు పడ్డారు. అధికారులు నూతన రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు పంపగా గత ఏడాది సెప్టెంబర్ మాసంలో ఫ్లడ్ డ్యామేజ్ నిధుల నుంచి రూ.కోటి 50 లక్షల నిధులు మంజూరయ్యాయి. ఆ నిధులతో 580 మీటర్ల పొడవు, 7 మీటర్ల వెడల్పుతో మునుగోడు శివారులోని వాగునుంచి రైస్ మిల్లుల వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం టెండర్ పిలిచింది. పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ నెల రోజుల క్రితం పనులను ప్రారంభించి ఇష్టానుసారంగా రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నాడు. సంబంధిత శాఖ ఉన్నతాధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని పనుల్లో ఎలాంటి నాణ్యత లోపం లేకుండా నిబంధనల ప్రకారం పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని పలువురు వాహనదారులు, ప్రయాణికులు కోరుతున్నారు.

కంకర తేలితేనే పట్టు ఉంటుంది

రోడ్డుపై కంకర తేలితేనే మంచి పట్టు ఉంటుంది. సిమెంట్‌లో డస్ట్ అధికంగా కలపడం వల్ల కంకర తేలుతుంది. ప్రతిపాదనలో సగం కంకర, సగం ఇసుక ఉంది. దాని ప్రకారమే మా సిబ్బంది దగ్గరుండి పనులు చేయిస్తున్నారు. కాంట్రాక్టర్ ఉదయం తొందరగా పనులు ప్రారంభించడంతో మా సిబ్బంది అరగంట ఆలస్యంగా వెళ్లి పనులను పర్యవేక్షిస్తున్నారు. – శిరీష్, ఆర్‌అండ్‌బీ ఏఈ, మునుగోడు

పనులు నాణ్యతతో చేయించాలి



నూతనంగా వేస్తున్న సీసీ రోడ్డు పనుల్లో ఎలాంటి నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా వేస్తున్నారు. విషయం తెలిసినా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. సరిపడా సిమెంట్ వేయకుండా అధికంగా కంకర కలిపి వేస్తుండడంతో రోడ్డుపై కంకర తేలి ఉంటుంది. ఉన్నతాధికారులు చొరవ తీసుకొని పనులు నాణ్యతతో చేయించాలి. – పందుల భాస్కర్, మాజీ ఎంపీటీసీ మునుగోడు

అర్హులకే దళితబంధు ఇవ్వాలి



నిరసన వ్యక్తం చేస్తున్న దళితులు

చిట్యాల : అర్హులనే దళితబంధు పథకం లబ్ధిదారులుగా ఎంపిక చేయాలని కోరుతూ సోమవారం చిట్యాల మండలంలోని పిట్టంపల్లి గ్రామంలో పలువురు దళితులు గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దళిత బంధు పథకంలో నిరుపేదలకు కాకుండా అధికార పార్టీలో కొనసాగుతున్న వారినే లబ్ధిదారులుగా ఎంపిక చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ వార్డు సభ్యురాలు మేడి సంతోష లింగస్వామి, మేడి లక్ష్మమ్మ, మేడి స్వరాజ్యం, మేడి ఫకీర్, ముత్తయ్య, మేడి యాదయ్య, మేడి అశోక్, మేడి లింగస్వామి, మేడి శంకరయ్య, మేడి లింగస్వామి పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిక

నల్లగొండ రూరల్ : కాంగ్రెస్‌తోనే సబ్బండ వర్గాలకు సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందుతాయని కాంగ్రెస్ పార్టీ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి, నల్లగొండ మండల జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య అన్నారు. సోమవారం నర్సింగ్‌బట్ల గ్రామంలో బీఆర్‌ఎస్‌కు చెందిన 50 మంది కాంగ్రెస్‌లో చేరారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ, సొంత జాగాలో ఇల్లు నిర్మించుకుంటే రూ.5లక్షలు, రూ. 500 లకే గ్యాస్, మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామన్నారు. ఎంపీటీసీ జకీరతాజ్, కాసాని లింగస్వామి, నగేష్, సత్యనారాయణ, భిక్షం, తిరుమల్‌రాం పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

నల్లగొండ టూటౌన్ : పట్టణంలోని విపస్య స్కూల్ విద్యార్థులు 14 మంది రగ్బీ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. భువనగిరిలో నిర్వహించిన ఎస్‌జీఎఫ్ అండర్–14, అండర్–17, బాలబాలికల జిల్లా స్థాయి రగ్బీ పోటీల్లో విజయం సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. విద్యార్థులను పాఠశాల చైర్మన్ బండారు ప్రసాద్ అభినందించారు.

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

నల్లగొండ టౌన్ : వైద్య ఆరోగ్యశాఖ పరిధిలోని 104 సేవల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య డిమాండ్ చేశారు. సోమవారం యునైటెడ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో డీఎంహెచ్ఓ కార్యాలయం ఆవరణలో 104 సిబ్బంది నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ కార్యక్రమంలో సత్తయ్య పాల్గొని మాట్లాడుతూ జిల్లా సెలక్షన్ కమిటీ ద్వారా ఎంపికైన వారందరినీ రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు శ్రవణ్‌కుమార్, మజీద్‌అలీ, శివచరణ్, స్వప్న, వెంకటయ్య, సునీత, కళ్యాణి, లావణ్య, వెంకన్న పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేయాలి

నకిరేకల్ : అందరూ సమష్టిగా పనిచేసి నకిరేకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలి నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం కోరారు. సోమవారం తన క్యాంపు కార్యాలయంలో నకిరేకల్ మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులలతో వీరేశం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నాయకత్వంలో తాను ముందుకు సాగుతానని అన్నారు. నకిరేకల్ మండలం నుంచి కాంగ్రెస్ పార్టీకి భారీ మెజార్టీ ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో నకిరేకల్ మాజీ సర్పంచ్ పన్నాల రంగమ్మ, పన్నాల రాఘవరెడ్డి, లింగాల వెంకన్న, యాసా కరుణాకర్‌రెడ్డి, కొండ వెంకన్నగౌడ్, దోరెపల్లి యాదగిరిగౌడ్, నూనె కోటి, కొండ అంజమ్మ, జ్యోతి, బొప్పని యాదగిరి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వీరేశం

రైతుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్దపీట

- ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

నల్లగొండ రూరల్ : రైతుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేశారని, త్వరలో రైతులు మరో గొప్ప శుభవార్త వినబోతున్నారని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని పలు గ్రామాల్లో సీసీ రోడ్లు, జీపీ భవన నిర్మాణాలకు ఆయన శంకుస్థాపన చేశారు. అదేవిధంగా రైతు వేదికలు, జీపీ భవనాలు, కమ్యూనిటీ హాళ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత 20 ఏళ్లలో జరగని అభివృద్ధిని సీఎం కేసీఆర్ నాయకత్వంలో చేసి చూపించానని అన్నారు. అభివృద్ధికి పట్టం కట్టేందుకు కారు గుర్తుపై ఓటు వేసి మరోసారి తనను దీవించాలని కోరారు. దండెంపల్లిలో రైతు వేదిక, జీపీ భవనం, చెన్నుగూడెంలో జీపీ భవనం, కొండారంలో జీపీ భవనం, పాతూర్‌లో జీపీ భవనం, గుండ్లపల్లిలో జీపీ భవనాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. చెన్నారంలో సీసీ రోడ్డు, దోమలపల్లి ప్రైమరీ హెల్త్ సెంటర్, కొత్తపల్లి, కంచనపల్లిలో సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఆయా కార్యక్రమాల్లో బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దేప వెంకట్‌రెడ్డి, బకరం వెంకన్న బడుపుల శంకర్, విమల, సర్పంచ్‌లు గుండెబోయిన శ్రీలత జంగయ్య, సరిత శ్రీనాథ్‌గౌడ్, తేజస్విని తిరుమలేష్‌గౌడ్, మల్లేష్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, నాగయ్య, యాదమ్మ, సైదులుయాదవ్, జానిరెడ్డి, సైదులుగౌడ్ పాల్గొన్నారు.

మరోసారి ఆశీర్వదించి గెలిపించండి



నల్లగొండ టూటౌన్ : అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

నల్లగొండ టూటౌన్ : 'పొద్దున లేచినప్పటి నుంచి మీ కళ్లెదుట ఉంటున్నా.. మీ సహకారంతో అభివృద్ధిని పరుగులు పెట్టించి నల్లగొండను అద్దంగా తయారు చేశా.. మీ బిడ్డను మరోసారి ఆశీర్వదించి గెలిపించాలి' అని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం నల్లగొండ మున్సిపాలిటీ పరిధిలోని సాయినదన్ కాలనీలో రూ.4.80 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలందరికీ అందుబాటులో ఉండి నల్లగొండ నియోజకవర్గ సమగ్రాభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నానని తెలిపారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన ఐదేళ్ల కాలంలోనే రూ.1600 కోట్లతో నల్లగొండ నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేశానని తెలిపారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ ప్రకారం దత్తత తీసుకుని నల్లగొండ అభివృద్ధిని పరుగులు పెట్టించారని అన్నారు. అడిగినన్ని నిధులు వెంటనే మంజూరు చేయడంతోనే ఐటీ హబ్, మెడికల్ కాలేజీ, రైతుబజార్, సమీకృత మార్కెట్, రహదారుల విస్తరణ, పట్టణ సుందరీకరణ పనులు పూర్తి చేయగలిగామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, కౌన్సిలర్ శంకర్, మంగారెడ్డి, నాగిరెడ్డి, యుగంధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు బంద్ విజయవంతం



ర్యాలీ నిర్వహిస్తున్న అఖిలపక్ష నాయకులు

మునుగోడు : నియోజకవర్గ కేంద్రమైన మునుగోడును మున్సిపాలిటీగా ఏర్పాటు చేయాలని, 50 పడకల ఆస్పత్రి, ప్రభుత్వ ఇంటర్, డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం మునుగోడు హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో చేపట్టిన బంద్ విజయవంతమైంది. ఉదయం నుంచి వ్యాపారులు తమ దుకాణాలను స్వచ్ఛందంగా మూసివేశారు. వివిధ పార్టీల నాయకులు ప్రధాన రహదారుల్లో ర్యాలీ నిర్వహించి బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మునుగోడు హక్కుల సాధన సమితి హడక్ కమిటీ కన్వీనర్ పాలకూరి నర్సింహగౌడ్, సర్పంచ్ మిర్యాల వెంకన్న, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నురిగి నర్సింహగౌడ్, సీపీఐ మండల కార్యదర్శి చాపల శ్రీను, బీజేపీ జిల్లా కార్యదర్శి దర్శనం వేణు, పాల్వాయి చెన్నారెడ్డి, పందుల భాస్కర్, ఎండీ అన్వర్, సాగర్ల లింగస్వామి, బీసం విజయ్, మేకల శ్రీనివాస్ రెడ్డి, మారగోని అంజయ్య గౌడ్, పందుల సురేష్, జిట్టగోని కృష్ణ, యసరాని దినేష్ , బెల్లి పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ వ్యవస్థాపకుడు కాన్షీరామ్‌కు నివాళి



కట్టంగూర్ : నివాళులర్పిస్తున్న బీఎస్పీ నాయకులు

చిట్యాల : బీఎస్పీ వ్యవస్థాపకుడు కాన్షీరామ్ వర్ధంతిని చిట్యాలలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాన్షీరామ్ చిత్రపటానికి బీఎస్పీ మండల అధ్యక్షుడు గ్యార శేఖర్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నార్కట్‌పల్లి మండల అధ్యక్షుడు చెర్కుపల్లి శాంతికుమార్, చిట్యాల మండల కోశాధికారి మునుగోటి సత్తయ్య, పట్టణ అధ్యక్షుడు అవిరెండి ప్రశాంత్, కార్యదర్శి అన్నిమల్ల సైదులు పాల్గొన్నారు.

కట్టంగూర్ : బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు కాన్షీరాం 17వ వర్ధంతిని సోమవారం కట్టంగూర్‌లో బీఎస్పీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాన్షీరాం చిత్రపటానికి బీఎస్పీ మండల అధ్యక్షుడు మేడి శ్రీనివాస్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏరు వెంకన్న, బోడ సందీప్, సంజీవ, మేడి నాగేష్, మల్లేష్, అంతయ్య, పిల్లి గణేశ్, లక్ష్మమ్మ, హేమలత, పూలమ్మ, రాధ, మేడి భరత్ పాల్గొన్నారు.

గృహలక్ష్మి ప్రొసీడింగ్స్ అందజేత

మునుగోడు : మండలంలోని 320 మంది లబ్ధిదారులకు గృహలక్ష్మి పథకం ప్రొసీడింగ్ పత్రాలను ఎంపీపీ కర్నాటి స్వామి సోమవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఆర్.భాస్కర్, తహసీల్దార్ నరేందర్, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలంతా బీజేపీ వైపే ఉన్నారు

రామగిరి(నల్లగొండ): ప్రజలంతా బీజేపీ వైపే ఉన్నారని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. సోమవారం గడపగడపకు బీజేపీ కార్యక్రమంలో భాగంగా తిప్పర్తి మండలంలో ఆయన పర్యటించారు. ఇంటింటికీ తిరిగి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈసారి ఎన్నికల్లో తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు గుండా వినయ్, ప్రధాన కార్యదర్శి వంగూరి రవి, గంగాధర్, శ్రీను, సతీష్, రవి, రజని తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల ముందస్తు అరెస్ట్

చిట్యాల : చలో హైదరాబాద్ తరలివెళ్లేందుకు సిద్ధమైన చిట్యాల మండలానికి చెందిన పలువురు ఆశా వర్కర్లను స్థానిక పోలీసులు సోమవారం ముందస్తుగా అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఆశా కార్యకర్తలు మాట్లాడుతూ తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అరెస్టయినవారిలో మహంకాళి పద్మ, మేడి లావణ్య, గోలి జయసుధ, గుంగుల స్వప్న, మల్లం పూజ, పత్తి అరుణ ఉన్నారు. అనంతరం వారిని వ్యక్తిగత పూచీకత్తుపై పోలీసులు విడుదల చేశారు.



చిట్యాల పోలీస్ స్టేషన్‌లో నినాదాలు చేస్తున్న ఆశా కార్యకర్తలు

నాకు నౌకరీ ఇవ్వండి.. మీకు సేవ చేస్తా

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి



మర్రిగూడ : గృహలక్ష్మి ప్రొసీడింగ్ పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

మర్రిగూడ : రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తనను మరోసారి గెలిపించి నౌకరి ఇప్పిస్తే ప్రజలకు సేవ చేస్తానని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో గృహలక్ష్మి పథకం లబ్ధిదారులకు ఆయన ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మరోసారి తనను ఆశీర్వదించి గెలిపిస్తే పెండింగ్ పనులతోపాటు శివన్నగూడ, కిష్టరాయనపల్లి రిజర్వాయర్లను సకాలంలో పూర్తి చేస్తానన్నారు. 20 గ్రామపంచాయతీలకు గాను మొదటి విడత 417 మంది గృహలక్ష్మి పథకం లబ్ధిదారులను ఎంపిక చేశామన్నారు. అంతకుముందు గట్టుప్పల్ మండలం అంతంపేట నుంచి రంగంతండా వరకు రూ.1.75 కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, రూ.1.36 కోట్లతో శివన్నగూడ–అంతంపేట వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులు, రూ.1.65 కోట్లతో లెంకలపల్లి–నెర్మట గ్రామాల మధ్య బ్రిడ్జి నిర్మాణానికి, రూ.1.05 కోట్లతో లెంకలపల్లి–కమ్మగూడ బీటీ రోడ్డు నిర్మాణానికి, రూ.1.35 కోట్లతో బట్లపల్లి–వట్టిపల్లి బీటీ రోడ్డు నిర్మాణానికి, రూ.5 లక్షలతో ఎస్సీ కమ్యూనిటీ హాల్, రూ.5 లక్షలతో హైస్కూల్ ప్రహరీ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీలు మెండు మోహన్‌రెడి, ఏడుదొడ్ల శ్వేతరవీందర్‌రెడ్డి, జెడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి, రైతుబంధు సమితి మండల కన్వీనర్ బచ్చు రామకృష్ణ, మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దంటు జగదీశ్వర్, లపంగి నర్సింహ, ఎంపీడీఓ జె.వెంకటేశ్వర్‌రావు, సర్పంచ్‌లు నల్లా యాదయ్య, వెన్నమనేని సుధాకర్‌రావు, కల్లు స్వాతినవీన్‌రెడ్డి, పాక నగేష్‌యాదవ్, ఎంపీటీసీలు సిలివేరు విష్ణు, ఊరిపక్క సరితానగేష్, గండికోట రాజమణిహరికృష్ణ, దాసరి మమతగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మె



చిట్యాల: బతుకమ్మలతో మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికులు

నల్లగొండ టౌన్ : మధ్యాహ్న భోజన కార్మికులను పెంచిన వేతనాలు చెల్లించేందుకు బడ్జెట్ విడుదల చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ సలీం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజన కార్మికులు చేస్తున్న సమ్మె శిబిరాన్ని ఆయన సందర్శించి మాట్లాడారు. కార్మికులు 12 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం అన్యాయమన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పోలె సత్యనారాయణ, అల్లి అనురాధ, దొడ్డి అండాలు, ఫాతిమా, రమణమ్మ, ముత్యాలు, అలివేలు, కాశమ్మ, రమణ, నాగమ్మ, మాణిక్యం, ముత్తమ్మ, మహేశ్వరి, పుష్పలత, ఇంద్ర పాల్గొన్నారు.

చిట్యాల : తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికులు సీఐటీయూ ఆధ్వర్యంలో చిట్యాలలో సోమవారం బతుకమ్మ ఆడుతూ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నారబోయిన శ్రీనివాసులు పాల్గొని మాట్లాడుతూ మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. మేడి హంస, ఆవుల అనసూయమ్మ, నోముల విజయ, మేడి లలిత, పసుకుల ధనమ్మ, సింగూరు అరుణ, జయమ్మ, యాదమ్మ పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళి అమలుకు చర్యలు

- నకిరేకల్ నియోజకవర్గంలో 2,44,467 మంది ఓటర్లు

నకిరేకల్ : కేంద్ర ఎన్నికల సంఘం తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను సోమవారం విడుదల చేయడంతో అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రమైన నకిరేకల్‌లో అధికారులు తక్షణమే ఎన్నికల నియమావళి అమలుకు చర్యలు చేపట్టారు. నకిరేకల్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం పరిధిలో నకిరేకల్, కేతేపల్లి, కట్టంగూరు, నార్కట్‌పల్లి, చిట్యాలతోపాటు యాదాద్రి భువనగిరి జిల్లాలోని రామన్నపేట మండలాలు ఉన్నాయి. మొత్తం నియోజకవర్గ వ్యాప్తంగా ఆరు మండలాల్లో 2,44,467మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు.1,22,021 మహిళలు 1,22,442 మంది థర్డ్ జెండర్ నలుగురు ఉన్నారు. మొత్తం పోలింగ్ స్టేషన్లు 305 ఉన్నాయి. నకిరేకల్‌లో 61, రామన్నపేటలో 59, చిట్యాలలో 52, కట్టంగూరులో 40, కేతేపల్లిలో 35, నార్కట్‌పల్లిలో 61 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశారు.

నకిరేకల్‌లో నామినేషన్ సెంటర్..

నకిరేకల్‌లోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయం ఆవరణలోనే తహసీల్దార్ కార్యాలయం ఉన్నందున నామినేషన్ల స్వీకరణ కోసం వ్యవసాయ మార్కెట్ కార్యాలయాన్ని ఎన్నికలు పూర్తయ్యే వరకు చీమలగడ్డలోని నిమ్మ మార్కెట్‌కు తరలించారు. ఈ మార్కెట్ కార్యాలయం ఛాంబర్‌లోనే నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.



అధికారులకు సూచనలు ఇస్తున్న అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్

ఫ్లెక్సీల తొలగింపు

నకిరేకల్‌లోని ఎన్నికల నామినేషన్ల కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ సోమవారం సందర్శించి ఎన్నికల ఏర్పాట్లపై సమీక్షించారు. నకిరేకల్ పట్టణంలో వివిధ ప్రాంతాల్లో ప్రచార వాల్ రైటింగ్స్, గోడలపై అతికించిన పోస్టర్లు, ఫ్లెక్సీలను మున్సిపాలిటీ సిబ్బందితో తొలగించే పనులను తహసీల్దార్ ప్రసాద్‌నాయక్, మున్సిపల్ కమిషనర్ బాలాజీ ప్రారంభించారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినందున అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల నియమావళి పాటించాలని సూచించారు.

వాల్ పోస్టర్లు, ఫ్లెక్సీల తొలగింపు



నల్లగొండ టూటౌన్ : గోడలపై రాసిన రాతలపై సున్నం వేస్తున్న మున్సిపల్ సిబ్బంది

నల్లగొండ టూటౌన్ : కేంద్ర ఎన్నికల సంఘం తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల చేయడంతో రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. ఇటీవల ప్రధాన రాజకీయ పార్టీలకు చెందిన ముఖ్య నాయకులు పోటాపోటీగా గోడలపై రాతలు, పోస్టర్లను అంటించారు. ఆశావహులు గతంలో ఎన్నడూ లేనివిధంగా పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేట్ భవనాల గోడలపై తమ ఫొటోలతో బొమ్మలు, పేర్లు రాయించుకుని విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో అనుమతి తీసుకోకుండా గోడలపై రాతలు, పోస్టర్లు వేయడానికి వీలు లేదు. దీంతో పట్టణంలోని ప్రధాన రహదారుల వెంట ఉన్న గోడలపై నేతల పేర్లు, బొమ్మలపై సున్నం వేసి మున్సిపల్ సిబ్బంది చెరిపేస్తున్నారు. నాయకుల పోస్టర్లను కూడా తొలగించే పనిలో సిబ్బంది నిమగ్నమయ్యారు.

మర్రిగూడ : రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో మర్రిగూడ మండల కేంద్రంలోని పలు రాజకీయ పార్టీ నాయకులకు సంబంధించిన ఫ్లెక్సీలను ఎంపీడీఓ జె.వెంకటేశ్వర్‌రావు, ఇన్‌చార్జ్ తహసీల్దార్ జూటూరు తారకరామన్, ఎంపీఓ యూసుఫ్, గ్రామపంచాయతీ సిబ్బందితో తొలగింపజేశారు. నేటి నుంచి అన్ని గ్రామాల్లో ఎన్నికల నిబంధనలు వర్తిస్తాయని ఎంపీడీఓ తెలిపారు.

మహిళలకు బతుకమ్మ చీరల పంపిణీ



నల్లగొండ టూటౌన్ : చీరలు పంపిణీ చేస్తున్న కౌన్సిలర్ నవీన్‌కుమార్ గౌడ్, తదితరులు

నల్లగొండ టూటౌన్ : నల్లగొండ పట్టణంలోని 30వ వార్డు హౌజింగ్ బోర్డు కాలనీలో సోమవారం స్థానిక వార్డు కౌన్సిలర్ మారగోని నవీన్‌కుమార్ గౌడ్ మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయస్వామి ఆలయ చైర్మన్ నేలపట్ల రమేష్, వార్డు ఇన్‌చార్జ్ రత్నయ్య తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : మండలంలోని చందుపట్ల గ్రామంలో సోమవారం జెడ్పీటీసీ మాద ధనలక్ష్మీనగేష్ మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఇమడపాక లక్ష్మీవెంకన్న, బీఆర్‌ఎస్ మండల అధకచక్ష కార్యదర్శులు ప్రగడపు నవీన్‌రావు, నోముల కేశవరాజు, నాయకులు కృష్ణకాంత్, ప్రభాకర్, నర్సింహారావు పాల్గొన్నారు.

12న పుట్ట సత్తయ్య స్థూపం ఆవిష్కరణ

నకిరేకల్ : సీపీఎం నాయకుడు పుట్ట సత్తయ స్థూపాన్ని ఆయన స్వగ్రామం చందుపట్లలో ఈ నెల 12వ తేదీన ఆవిష్కరించనున్నట్లు సీపీఎం మండల కార్యదర్శి రాచకొండ వెంకట్‌గౌడ్ తెలిపారు. నకిరేకల్‌లోని సీపీఎం కార్యాలయంలో సోమవారం జరిగిన పార్టీ మండల, పట్టణ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టణ కార్యదర్శి వంటెపాక వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ మర్రి వెంకటయ్య, వంటెపాక కృష్ణ, గంధమల్ల బాలస్వామి, ఎరుకలి అంజయ్య, అక్కెనపల్లి సైదులు, ఏర్పుల తాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.